## మంథనిలో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

### గంట సమయాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సీఈసీ

మంథని, అక్టోబర్ 30: మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన మంథని నియోజకవర్గంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించినట్లు మంథని ఆర్వో హనుమానాయక్ తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంగా మంథని నియోజకవర్గంలో మావోయిస్టులు ఎన్నికల సమయంలో విధ్వంసం చేసిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు ప్రాంతాలైన మంథని, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, సిర్పూర్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలంలో సాయంత్రం గంట పాటు సమయాన్ని సీఈసీ తగ్గించింది. ఈ 13 నియోజకవర్గాల్లో మినహా రాష్ట్రంలోని 106 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ప్రకటించింది. గత ఎన్నికల్లో సైతం మంథని నియోజకవర్గంలో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు.

# సమ్మేళనాలు సక్సెస్

- భూపాలపల్లి బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్
- సమన్వయంతో ముందుకు సాగుతున్న కార్యకర్తలు
- గులాబీ గూటికి హస్తం, కమలం నాయకులు
- ఒకే రోజు కాంగ్రెస్, బీజేపీని వీడిన 500 మంది
- కొనసాగుతున్న చేరికల పరంపర
- ప్రచారానికి రానున్న ఎమ్మెల్సీ సిరికొండ
- గౌతమ్‌రెడ్డి వెంట నడుస్తున్న యూత్



వేశాలపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాకప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పక్కన గండ్ర గౌతమ్‌రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాయకులు, కార్యకర్తల్లో సమన్వయానికి దోహదపడుతున్నాయి. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య సమ్మేళనాల్లో పాల్గొని నాయకులు, కార్యకర్తలకు మేమున్నాం అంటూ భరోసానిస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను సరిచేస్తూ సమన్వయంతో ముందుకు నడిపిస్తున్నారు. దీంతో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నాడు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కేసీఆర్ మ్యానిఫెస్టో హామీ పత్రాలతో గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్‌యేనని, భూపాలపల్లిలో గెలిచేది గండ్ర వెంకటరమణారెడ్డేనని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసిస్తూ హస్తం, కమలం శ్రేణులు ఆ పార్టీలకు గుడ్‌బై చెప్తున్నారు. గ్యారెంటీలు ఒక డ్రామా అంటూ ప్రజలకు వివరిస్తున్నారు.

### ఒకే రోజు 500 మంది గులాబీ గూటికి

భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరికొత్తపల్లి, చిట్యాల, భూపాలపల్లి మండలాల నుంచి ఒకే రోజు సోమవారం 500 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య, పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుమారు 200 మంది, వార్డు కౌన్సిలర్ రజితా జుమ్ములాల్, పార్టీ సీనియర్ నాయకులు మోతె రాజు, వార్డు అధ్యక్షుడు దుండ్ర కుమార్‌యాదవ్, పార్టీ నేతలు కొడారి రాజేందర్, జాగరి అజయ్, ముస్కె పద్మ, తాత సంపత్, పోలవేన ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు కొడారి రాజేందర్ ఆధ్వర్యంలో వివేకానంద యూత్ కమిటీ సభ్యులు మేకల లక్ష్మీపతి, మునిగంటి శశి, గంట స్వామి, తాత రాజ్‌కుమార్, గజ్జె ప్రశాంత్, పాలిక విజేందర్‌తో పాటు మరో 20 మంది కారెక్కారు. గోరికొత్తపల్లి మండలం నుంచి సుమారు 150 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గండ్ర వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చిట్యాల మండలం గోపాల్‌పూర్‌కు చెందిన 50మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇదిలా ఉండగా ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, జంగేడు గ్రామాల నుంచి 250 మంది బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులతో పాటు మరికొంత మంది యువకులు చేరిన విషయం తెలిసిందే. బీజేపీ, కాంగ్రెస్ నుంచి చేరికల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది.

### యువతకు టచ్‌లో గౌతమ్‌రెడ్డి

నియోజకవర్గంలోని యువకులతో బీఆర్‌ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి టచ్‌లో ఉంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అన్ని మండలాలకు చెందిన యూత్ నాయకులు, అనుబంధ సంఘం యూత్ నాయకులతో గౌతమ్‌రెడ్డి కలుపుకుపోతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తున్నారు.

### కలిసి వస్తున్న 'చారి' వర్గం

భూపాలపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డిని అదిష్టానం ప్రకటించడంతో కొంత మేరకు అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వర్గం ఇప్పుడిప్పుడే కలిసి వస్తుంది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సిరికొండతో చర్చలు జరిపి గండ్రకు సహకరించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై మధుసూదనాచారి తనయుడు సిరికొండ ప్రశాంత్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అదిష్టానం ఆదేశాలను పాటిస్తామని, వారు ఆదేశిస్తే గండ్ర గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటామని వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ విషయమై పలుమార్లు గండ్ర వెంకటరమణారెడ్డి మధుసూదనాచారి ఇంటికి వెళ్లి తన గెలుపుకు సహకరించాలని అభ్యర్థించారు. త్వరలోనే ఎన్నికల ప్రచారానికి వస్తానని హామీ ఇచ్చారని రమణారెడ్డి వెల్లడించారు. దీంతో చారి వర్గం నాయకులు, కార్యకర్తలు క్రమక్రమంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. దీంతో భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జోష్ కనిపిస్తున్నది.

## సోషల్ మీడియా పోస్టులపై నిఘా

### ములుగు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



ఎంసీఎంసీ సెంటర్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగుటౌన్, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోనున్నట్లు ములుగు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సిబ్బందికి సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుం డా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గం పరిధిలో నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ములుగు మండలం మహ్మద్ గౌస్‌పల్లి, దేవనగర్, వెల్తుర్లపల్లి, ఏటూరునాగారంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. మద్యం, డబ్బు, ఇతర వస్తువుల అక్రమ తరలింపులు జరుగకుండా ఎల్ఎస్ఈడీ ద్వారా 24 గంటలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్వో ఎండీ రఫిక్, కలెక్టరేట్ ఏవో ప్రసాద్, ఎంసీఎంసీ విభాగం సిబ్బంది ఎస్ సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ ఎస్ భవిత, సీనియర్ అసిస్టెంట్ సురేశ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపీవో ఫిరోజ్ పాషా, ఏపీవో బీ వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## 'సి-విజిల్' ద్వారా ఫిర్యాదులు చేయండి

### భూపాలపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 30 : ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రజలు సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, వీడియోలు సి-విజిల్ యాప్ ద్వారా తీసి పంపించాలని తెలిపారు. ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫొటోలు, వీడియోలు తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని, జియో గ్రాఫిక్, ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదవుతుందని తెలిపారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లో ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేయాలని, మీ సెల్ నంబర్‌ను గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

మహదేవపూర్,అక్టోబర్ 30 : మండలంలోని సూరారంలో పలు బెల్టు షాపులపై పోలీసులు తనిఖీలు నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామంలో సోమవారం నాగిల్ల మనోజ్ కిరాణా షాపులో తనిఖీలు చేస్తుండగా అతని ఇంటి ముందు కారు అనుమానాస్పదంగా ఉండడంతో అందులోనూ తనిఖీ చేశామన్నారు. అందులో 15 ఫుల్ బాటిళ్లు, 26 క్వార్టర్లు, 17బీర్లను గుర్తించి కారును స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. కారును సీజ్ చేసి నిందితుడు నాగిల్ల మనోజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్స్ ఉపేందర్, శంకరయ్య, పోలీసులు శ్రీధర్, అరుణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

మీ ఆదాయం, మీ చేతుల్లో

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

HMDA అప్రూవ్డ్ ప్లాటు



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME

I, the under signed **NARAGANI VENKATAIAH** (New Name) previously called **NARAGONI VENKATAIAH** (Old Name) and Residing at H.No. 2-21, Palampeta, Venkatapur, Mulugu Dist. T.S. India, and solembly declare.

PASSPORT MISSING

I, **Thummala Sunil Kumar** S/o Thummala Sachidooda Reddy, Age: 56 yrs, Lost my **Passport No. B24194B1** While Copying the Xerox Center at Subedari, Hanamkonda On 10-09-2023. And not tracedout till today. If anyone see my Passport please inform R/o H.No. 1-8-243/A, Flat No. 501, Kishore Bhavan, Balasamudram, Hanumakonda Dist.

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565